అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 07 ఆగస్టు 2022 పేజీలు : 04

ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎందే

ఎమ్మెల్యేకు హారతులు పడుతున్న గ్రామ మహిళలు

వృద్ధురాలితో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

తనకల్లు, ఆగస్టు 6 ప్రభాతవార్త

ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిదే అని ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమనేతదే అని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ముండ్లవారి పల్లి పంచాయితీలో, దండువారిపల్లి, బీమ్లానాయక్ తాండ, వెంకటరాయునిపల్లి, బిలే నాయక్ తండా, యనమల వారి పల్లి జామలా నాయక్ తండా, పిఆర్ తండా గ్రామాలలో గడపగడపకు వెళ్లి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అడుగడుగునా హారతులు, నీరాజనాల మధ్య ఘన స్వాగతంపలికారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో మీకు అందుతున్న పథకాలు, వాటి లబ్ది తదితరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వంపైన ఉన్న ఆత్మ విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని ఈ సందర్భంగా ప్రజలు తెలిపారు. సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందిస్తామని గ్రామంలో గల వీధి రోడ్లను ప్రారంభిస్తామని ప్రజలతో ఎమ్మెల్యే తెలిపారు. గతంలో లాగాకాకుండా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన గ్రామ ప్రాంతంలోని ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నియోజకవర్గ వ్యాప్తంగా చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, జడ్పిటిసిలు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, మండల కన్వీనర్, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, ఇతర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, శ్రేయోభిలాషులు, గ్రామ కార్యకర్తలు, నాయకులు గ్రామ సర్పంచు రామచంద్రారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, బాబురెడ్డి, రాజశేఖర్‌నాయుడు, నర్సి రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమణానాయక్‌లు పాల్గొన్నారు.

బిటిపి కింద లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి ఉష శ్రీచరణ్

బిటిపి ప్రాజెక్టులో గంగపూజ నిర్వహిస్తున్న మంత్రి

5వ గేట్‌ను తెరచి నీటిని వదలుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం/ బ్రహ్మసముద్రం, అగస్టు 6 ప్రభాతవార్త

బైరవానితిప్ప ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో భారీగా నీరు చేరుకోవడంతో పూర్తిస్థాయిలో నీరు వచ్చింది.

ఈ సందర్భంగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్‌న శనివారం బిటి ప్రాజెక్టును సందర్శించి గంగపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ గేటు కూడా తెరచి స్పిల్‌వే ద్వారా నీటిని కిందకు వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురవడంతో అన్ని ప్రాజెక్టుల్లోనూ భారీగా నీరు చేరుకోవడంతో జలకళ ఏర్పడుతోందని తెలిపారు. చాలా కాలం తరువాత బిటి ప్రాజెక్టుకు కూడా పూర్తి స్థాయిలో నీరు చేరడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా 5వ గేటు ద్వారా నీటిని విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు, గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎలాంటి కష్టం కలుగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడుగడుగునా కళ్లకు కట్టినట్లు అభివృద్ధి

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్రమంతా అభివృద్ధి అడగడుగునా కళ్లకు కట్టినట్లు కనిపిస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆమె శనివారం మండల పరిధిలోని ఈస్ట్ నర్సాపురం గ్రామ నూతన సచివాలయాన్ని, బల్క్‌మిల్క్ యూనిట్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం రైతులకు ప్రభుత్వ రాయితీపై స్ప్రింక్లర్లు, పైపులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ.. ఏ గ్రామానికి వెళ్లినా ప్రభుత్వ సేవలన్నీ ప్రభుత్వ ముంగిటకే అందజేసే సచివాలయం, రైతులకు విత్తనం నుంచి విక్రయం దాకా సేవలు అందించే రైతు భరోసా కేంద్రం, గ్రామాల్లోనే వైద్యసేవలు అందించే వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, పాడి రైతులకు మేలు జరిగేలా బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ సెంటర్,నాడునేడు ద్వారా అనేక రకాల వసతులతో సుందరంగా రూపుదిద్దుకున్న పాఠశాలలు, రైతన్నల కోసం గోడౌన్ ఇలా కళ్లముందే అభివృద్ధి కనిపిస్తోందన్నారు. చంద్రబాబునాయుడు కాగితాల మీదే అభివృద్ధి అంతాకనిపించేదని, అది చేస్తాం.. ఇది చేస్తామని.. గొప్పలు చెప్పుకోవడమే కానీ చేసిందేమీ లేదని విమర్శించారు. అదే జగనన్న ప్రభుత్వంలో కాగితాలపై కాదు ప్రతి గ్రామంలో కనిపిస్తున్నాయని, ప్రతిపక్షాలన్నీ కళ్లు తెరిచి చూడాలన్నారు. రాష్ట్రమంతా సస్యశ్యామలంగా ఉందని, వర్షాలు సంమృద్ధిగా పడుతున్నాయన్నారు. అందుకే రైతన్నలకు సబ్సిడిపై గతంలో వ్యవసాయ పరికరాలు ఇచ్చామని, ఇప్పుడు స్ప్రింక్లర్లు, పైపులు అందిస్తున్నామన్నారు. ఇలాంటివి చంద్రబాబునాయుడు పరిపాలనలో ఎప్పుడైనాచూశామా అని ప్రశ్నించారు. నా అక్కలు, నా చెల్లెమ్మలంటూ జగనన్న మహిళలకు ఎంతో చేస్తున్నారన్నారు. మీరందరూ జగనన్నను మళ్లీ ఆశీర్వదిస్తే ఇంతకన్నా మంచి ప్రజా పరిపాలన అందిస్తారని, ప్రజల హర్షధ్వనాల మాధ్య ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, వైస్ ఎంపిపి విజయ, గ్రామ సర్పంచు గోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఆలూరు రమణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఎంపిటిసి చిన్న జయన్న, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఏపిఓ విజయభారతి, ఎంఇఓ నరసింహరాజు, ట్రాన్స్‌కో ఏఇ విజయ్‌కుమార్, ఐకెపి ఏపిఎం నారాయణస్వామి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే సంక్షేమం తెచ్చిన ఘనత సీఎం జగన్‌దే..

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత

సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఆగస్టు 6 ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 50వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ శేఖర్‌బాబుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శనివారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు మూడేళ్ల పాలనలో అందిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే అనంత లబ్దిదారులకు వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ చేపట్టని విధంగా మూడేళ్ల పాలనలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను అమలు చేస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్తు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే నని కొనియాడారు. గతంలో సంక్షేమ పథకాలు అందాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, అందుకు భిన్నంగా వాలెంటీర్, సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసి లబ్దిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేసి పారదర్శక పాలనకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారంచుట్టారన్నారు. అనంతపురం నగరంలో సైతం గతంలో ఎన్నడూ లేని విధంగా మూడేళ్ల పాలనలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతోనే సాధ్యమతుందన్నారు. ప్రజలకు మేలు చేసేలా తమ ప్రభుత్వం పనిచేస్తుంటే ఓ వర్వలేక విపక్షాలు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారులతో ముచ్చటించారు. స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అంచనాలు తయారు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత , కొగటం విజయభాస్కర్‌రెడ్డితోపాటు వైసీపీ నేతలు అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే పరిపాలన తెచ్చాం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు - ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం

- గడప గడపలో ప్రజల నుంచి అనుహ్య స్పందన - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

జోరువానలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే.

పెనుకొండ ఆగస్టు06 ప్రభాతవార్త

చరిత్రలో ఎవరూ చేయని విదంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 13,14,15 వార్డుల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఊరివాకిలి అంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు ప్రజలతో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ జరగని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన అందుతోందన్నారు. సచివాలయ వ్యవస్థ కారణంగా ఉద్యోగులు, వాలంటీర్లు ప్రజల వద్దకే వెళ్లి పథకాలు అందిస్తున్న పరిస్థితి ఉందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్నామన్నారు. ప్రజల్లో ప్రభుత్వానికి ఆదరణ చూసి ప్రతిపక్షాలు ఉనికి కోసం విమర్శిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఉమ్మర్‌ఫరూక్, వైస్‌చైర్మన్లు నందిని జయశంకర్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీరాములు, యంపిపి గీతారామ్మోహన్‌రెడ్డి, మండలపార్టీ కన్వీనర్ నాగలూరుబాబు, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, యంపిడిఓ శివశంకరప్ప, కమీషనర్ వంశీకృష్ణబార్గవ్, తహశీల్దార్ స్వర్ణలత, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు

అన్ని విధాల సహకరిస్తాం

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 06, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాల సహకరిస్తామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు కలెక్టర్ అధ్యక్షతన సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమల(మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం)యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, దీని యొక్క ముఖ్యఉద్దేశ్యం చిన్నచిన్న పరిశ్రమలు ఒకేచోట ఉండే విధంగా క్లస్టర్ల అభివృద్ధికి సంబంధించిన సాంకేతికత మౌళిక సదుపాయాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రీతిలో ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఈ క్లస్టర్ అభివృద్ధిలో భాగంగా యాజమాన్యాలు 10 శాతం భాగస్వామ్యంతో ముంకదు వస్తే రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం, కేంద్ర ప్రభుత్వం ద్వారా 70 శాతం గ్రాంట్ మంజూరౌతుందన్నారు. సుమారు రూ.10 కోట్ల వరకు అవకాశం ఉంటుందని, అలాగే రూ.10 కోట్ల నుండి రూ.30 కోట్ల వరకు ఏర్పాటు చేసే ప్రాజెక్టుకు సభ్యులు 20% జమ చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం 20%, కేంద్ర ప్రభుత్వం 60% అలాగే వాడుకలో ఉన్న ఇండస్ట్రియల్ పార్కులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం 50% చొప్పున గ్రాంట్ మంజూరు చేస్తాయన్నారు. జిల్లాలో క్లస్టర్ల ఏర్పాటుకు భూ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తెచ్చిన ఎడల వాటిని ప్రభుత్వనియమ నిబంధనలతో పరిష్కరిస్తామన్నారు. కావున పరిశ్రమల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉపాధి మార్గాలు మెరుగుపరుచుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, డివ్యూటీ డైరెక్టర్ ఎస్ఎంబాషా, ఎడి మంగపతి, క్షేత్రాధికారులు రామాంజినేయులు రెడ్డి, నాగార్జున, క్లస్టర్ ప్రతినిధులు, కె.వి.రమణ, మూర్తి, సరితరాధాకృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కాలవ ఇంట్లో వివాహ వేడుకల సందడి

- భారీ ఎత్తున హాజరైన నేతలు

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమార్తె వివాహానికి హాజరైన ప్రముఖులు

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమారుడు భరత్-నిర్మల ఎంగేజ్‌మెంట్ దృశ్యం

ఎటిపి08, 09 :అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఇంట్లో వివాహ వేడకల సందడి కన్నుల పండువగా కనిపించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, ముఖ్యులు హాజరయ్యారు. ఈ వివాహ వేడుకలకు అనంతపురం శివారులోని ఎంవిఆర్ ఫంక్షన్ హాల్ వేదికైంది. శనివారం సాయంత్రం ఎంవిఆర్ ఫంక్షన్ హాల్ అతిథులతో, అభిమానులతో కాలవ బంధువులతో కిటకిటలాడింది. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమారుడు భరత్, డా.నిర్మల వివాహ ఎంగేజ్ మెంట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. అదే విధంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కూతురు గౌతమి, అనిల్ వివాహ రిసెప్షన్ కార్యక్రమం కూడా ఒకే రోజు శనివారం రాత్రి అదే వేదికపై ఘనంగా జరిగింది. కుమారుడు రిసెప్షన్ వేడుక ముగిసిన వెంటనే కూతురు గౌతమి వివాహ రిసెప్షన్ జరిగింది. ఆదివారం రోజు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమార్తె గౌతమి, అనిల్‌లకు వివాహం జరగనుంది. ఇందులో భాగంగా

మిగతా 4లో...

వైభవంగా శ్రీ లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం

-శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

పెన్నహోబిళంలో శ్రీవారి పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం శ్రావణ శుద్ధ నవమి శనివారం సాయంత్రం శ్రీవారి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చి దిద్దిన పల్లకీలో కొలువుదీరి చ్చిన ప్రధానాలయం చుట్టూ ప్రాకార్తోత్సవం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు కొండపైన శ్రీవారిని కొండకింద శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మోక్కుబడులు తీర్చుకోగా ఆనవాయితీ ప్రకారం భక్తులకు ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, సభ్యులు సోమశేఖర్, అర్చకులు బాలాజీచార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద పాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ఎగ్జిబిషన్

-జాతీయ జండా రంగుల దుస్తుల్లో 75 ఆకారంలో విద్యార్థులు

జాతీయ జండా రంగుల్లో 75 ఆకారంలో విద్యార్థులు

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం అర్బన్ సీఐ వి.హరినాథ్ ఆధ్వర్యం లో విద్యార్థులతో అజాదీకా అమృత్ మహోత్సవ్ ఎగ్జిబిషన్ జరిగింది. విద్యార్థులు జాతీయ జండాలోని మూడు రంగుల దుస్తులు ధరించి జాతీయ జండాలు చేతబట్టి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 అయిన సందర్భంగా ఆ ఆకారంలో కూర్చొని దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగరత్న, హెచ్ఎం రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

10న ఉద్యోగుల నియామకాలకు అనంతపురంలో ఇంటర్వ్యూలు

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త : మహారాష్ట్ర బేస్డ్ ఆర్గానిక్ ఆగ్రో కెమికల్ కంపెనీలో సేల్స్ రెప్రజెంటేటివ్, సేల్స్ ఆఫీసర్లుగా నియామకాలకు ఈనెల 10వ తేదీన అనంతపురంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రసాద్ లాడ్జీలో ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం 4 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఇంటర్వ్యూల ఇంచార్జులు సురేష్, చంద్రమోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్సీ అగ్రికల్చర్, ఏదైనా డిగ్రీ, అగ్రికల్చర్ డిప్లొమోలో 2 సంవత్సరాల అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు అనంతపురం, ధర్మవరం, కదిరి, తాడిపత్రి, ఉరవకొండ, కడప, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు ప్రాంతాల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమ్మపాలకు ప్రత్యామ్నాయం మరొకటి లేదు..!

-ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో ఐసీడీఎస్ పీడీ డా॥బి.ఎన్.శ్రీదేవి

చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న ఐసీడీపీ పీడీ డా॥బి.ఎన్.శ్రీదేవి

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త : వ్యాధి నిరోధక శక్తిని అందించి బిడ్డను సంపూర్ణ ఆరోగ్య వంతునిగా తీర్చిదిద్దే విషయంలో తల్లిపాలు ఎంతో దోహదపడుతా యని తల్లిపాలకు మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డా॥బి.ఎన్.శ్రీదేవి పేర్కొన్నారు. ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల, విడపనకల్లు మండలంలోని కొట్లాపల్లి గ్రామాల్లో జరిగిన తల్లిపాల వారోత్సవాలను తనిఖీ చేసిన పీడీ ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించా రు. ఈ సందర్భంగా పీడీ డా॥బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ అవగాహన లేక కొందరు తమ బిడ్డలను చనుపాలకు దూరం చేస్తున్నారని వివరించారు. తల్లిపాలు అందకపోతే కలిగే నష్టాల గురించి తెలిస్తే ఆ పొరపాటు వాళ్లు మళ్లీ చేయరన్నారు. బిడ్డకు పాలు ఇవ్వకపోవడంవల్ల యేటా ఎంతో మంది రొమ్ము క్యాన్సర్‌కు గురవుతుంటే మరి కొంతమంది మధుమేహ సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. సరైన సమయానికి తల్లిపాలను బిడ్డకు అందించగలిగితే ప్రతి యేట లక్షమంది శిశువున్ని మనం కాపాడవచ్చన్నారు. బిడ్డ పుట్టిన తొలి 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తర్వాత అనుబంధ ఆహారం పెట్టాలని హితవు పలికారు. 6 నెలలు నిండిన బిడ్డలకు అన్నప్రాసన చేశారు. 104 వైద్యాధికారిణి, సీహెచ్ఓలు, ప్రాజెక్టు సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోండి

-నీట మునిగిన పంట పొలాల పరిశీలనలో సీపీఐ నాయకులు

దెబ్బతిన్న వేరుశెనగ పంటను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉరవకొండ నియోజక వర్గంలోని వివిధ మండలా ల్లో పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి జి.వన్నూరుసాబ్, మండల కార్యదర్శి తలారి మల్లికార్జున తదితరులు డిమాండ్ చేశారు. శనివారం వారు పట్టణ శివారులో నీట మునిగిన వేరుశెనగ తదితర పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని అధికారులు గ్రామాలకు వెళ్లి అంచనా వేయాలన్నారు. ఎకరాకు 50వేల రూపాయల పరిహారం అందించడంతోపాటు ప్రత్యామ్నాయ విత్తనాలను ఉచితంగా అందించాలని, రైతుల అప్పులను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు వెంటనే స్పందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని లేని పక్షంలో బాధిత రైతులను కలుపుకొని జిల్లా కలెక్టరేట్‌వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. కాగా భారీ వర్షాలకు కుళ్లిపోయిన వేరుశెనగ చెట్లను నాయకులు స్థానిక మండల తహశీల్దార్‌కు చూపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు రాజు, రజాక్‌షేక్, రైతులు మధు, ఈశ్వరప్ప తదితరులు ఉన్నారు.

ఆరోగ్య సలహా సంఘం సభ్యునిగా ఎంపిపి ఎన్నిక

బ్రహ్మసముద్రం అగస్ట్ 06 ప్రభాతవార్త,

మండలకేంద్రంలోని ప్రాథమిక అరోగ్యకేంద్రంలో డాక్టర్ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో హాస్పెటల్ అభివృద్ధి సలహా మండలి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అరోగ్య సలహా మండలి అధ్యక్షుడిగా ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి ఎన్నుకోగా,కన్వినర్‌గా డాక్టర్ రాజేష్‌కుమార్, సలహాసంఘం సభ్యులుగా తహశీల్దార్ బాలకిషన్,ఎంపిడీఓ వెంకట్‌నాయుడు,సర్పంచ్‌లు పూజ,అంజినమ్మ,బ్రహ్మసముద్రం అంగన్‌వాడి కార్యకర్త సత్యవతిని ఎన్నుకొన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించి అభివృద్ధి చేస్తామని అన్నారు.

ఉరవకొండలో అక్రమ కుళాయిలన్నింటినీ తొలగించండి..!

-ఎక్కడైనా సిబ్బందే అక్రమ కుళాయిలు ఇచ్చినట్లు తెలిస్తే కఠిన చర్యలు-అధికారులతో సమీక్షలో స్పష్టం చేసిన ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాష

ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాష

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త : పట్టణంలో ఇటీవలి కాలంలో విచ్చలవిడిగా వేసిన అక్రమ కుళాయిల న్నింటినీ తొలగించా లని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాష స్థానిక అధికారులను ఆదేశించారు. విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ (వీడబ్ల్యూఎస్‌సీ) అనుమతి లేకుండా కొత్తగా ఒక్క కనెక్షన్ కూడా ఇవ్వడానికి వీలులేదని ఎక్కడైనా అధికారులుగాని సిబ్బందిగాని అక్రమ కుళాయి కనెక్షన్లను ప్రోత్సహించినట్లు, ఇచ్చినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎస్ఈ శనివారం ఉరవకొండ పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఈఈ శ్రీనివాసులుతో కలిసి స్థానిక డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈఈ ఫమీదా, సైట్ ఇంజనీర్ దాక్షాయణి, స్కీమ్ కాంట్రాక్టర్ హరినాథ్‌రెడ్డితో సీపీడబ్ల్యూ స్కీమ్, పీఏబీఆర్ నీటి పథకాల నిర్వహణ, పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాలకు క్రమం తప్పకుండా నీటి సరఫరాపై చర్చించారు. అనంతరం నింబగల్లు గ్రామంలోని సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని చెడిపోయిన ఫిల్టర్‌బెడ్లు, నెర్రలు చీలి ప్రమాదకరంగావున్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల గట్లు, ఇటీవల కురిసిన వర్షాలకు రా వాటర్ పంపింగ్ కేంద్రంవద్ద కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లను పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. ఉరవకొండ జరిపిన సమీక్ష అనంతరం ఎస్ఈ ఇషాన్‌బాష విలేఖరులతో మాట్లాడుతూ నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని ఫిల్టర్ బెడ్లను జెడ్పీ నిధులు 1.5 కోట్ల రూపాయలతో మరమ్మతులు చేయించి అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేస్తామన్నారు. మెయింటనెన్స్ నిధులు కోటి రూపాయల వరకు ఉన్నాయని వాటితో ఇతర అవసరమైన పనులు చేపట్టాలని సూచించామన్నారు. వీడబ్ల్యూఎస్‌సీ కమిటీకు స్థానిక సర్పంచ్ ఛైర్మెన్‌గా ఉంటారని ప్రత్యేక బ్యాంకు ఖాతాను కూడా ఏర్పాటు చేస్తామని కొత్త కుళాయి కనెక్షన్ కావాలనుకునేవారు నిబంధల మేరకు ఆ ఖాతాలో డిపాజిట్ మోత్తాలు చెల్లించి కమిటీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని డిపాజిట్లు కట్టని కుళాయిలను అక్రమ కుళాయిలుగా పరిగణించడం జరుగుతుందన్నారు.

ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను గుర్తించండి : ఉరవకొండ పట్టణంలోపాటు సీపీడబ్ల్యూ స్కీమ్ పరిధిలోని గ్రామాల ప్రజలు తాగునీటి కోసం దాదాపు రెండు నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని గుర్తించి రోజు విడిచి రోజు నీటి సరఫరా యుద్ధప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీపీ చందా చంద్రమ్మ, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి యం.బసవరాజు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషను కోరారు. ఎస్ఈ ఉరవకొండకు వచ్చినట్లు తెలియగానే స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంవద్దకు వచ్చిన వారు ఆయనతో సమావేశమై పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ముందుగా అక్రమ కుళాయి కనెక్షన్లు తొలగించాలని, రోడ్లన్నింటినీ చిద్రం చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఉరవకొండ స్కీమ్ డబ్బును సమస్యలు పరిష్కారానికి వినియోగించుకోవాలన్నారు. 15, 20 రోజులైనా కుళాయిలకు నీరు సరఫరా కాకపోవడంతో ప్రజలకు ఏం సమాధానం చెప్పాలో కూడా తెలియని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో పూర్తిస్థాయిలో నీటిని నింపుకొని రాబోవు రోజులు ఎక్కడా నీటి సమస్య ఉత్పన్నం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. ఉరవకొండ ఆర్‌డబ్ల్యూఎస్ స్కీమ్‌లకు విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని వారు ఎస్ఈ దృష్టికి తీసుకురాగా ఆయన స్థానిక విద్యుత్ ఏఈ గురుమూర్తికు ఫోన్‌చేసి మాట్లాడారు. అవసరమైతే ఉరవకొండ నీటి పంపింగ్‌కు జనరేటర్‌ను కొనగోలు చేస్తామని ఎస్ఈ భరోసా ఇచ్చారు.

మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోండి

-బంజారా గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ సురేష్‌నాయక్

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త : మహిళలపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నటువంటి ప్రజాప్రతినిధులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బంజారా గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ సురేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలచేత ఎన్నుకోబడినటువంటి ప్రజాప్రతినిధులు సమాజానికి జవాబుదారితనంగా, ఆదర్శంగా ఉండాలని అందుకు భిన్నంగా కొందరు మహిళలపట్ల అసభ్యకరం గా ప్రవర్తిస్తున్న తీరు చూస్తే సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉందని వాపోయారు. రెండు రోజుల క్రితం హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ ఒక మహిళతో నగ్నంగా వీడియో కాల్ చేసి మాట్లాడినట్లు సామాజిక మాధ్యమాలు, టీవీ ఛానళ్లలో ప్రసారం అయిందన్నారు. దేశ అత్యున్నత చట్టసభకు ప్రతినిధ్యం వహిస్తున్న ఒక ఎంపీ ఇంత నీచంగా వ్యవహరించడం పార్లమెంటు వ్యవస్థనే అప్రతిష్టపాలు చేసేలా ఉందన్నారు. నగ్నంగా మాట్లా డిన వీడియో, ఆడియో బహిర్గమైనా ప్రభుత్వం సరైన తీరిలో స్పందించ లేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర మహిళాకమీషన్‌కు లేదా అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు అసభ్యం గా ప్రవర్తిస్తే ఒకన్యాయం, సామాన్యులకు మరో న్యాయం అన్నట్టు రాష్ట్రంలో కమీషన్ వ్యవహరిస్తోందని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన వారిమీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పంటసాగుచేసిన ప్రతి రైతుకు ఈ క్రాప్ బుకింగ్

-అవగాహన కార్యక్రమానికి హాజరైన ఎంపిడిఒ, జెడ్‌పిటిసి, ఎఒ

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి

గోరంట్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా పంట సాగుచేసిన ప్రతిరైతుకు ఈ క్రాప్ బుకింగ్ చేయడం జరుతుందని మండల వ్యవసాయా ధికారి మహబూబ్‌బాష తెలియచేశారు. ఈ క్రాప్‌బుకింగ్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్య క్రమానికి ఎంపిపి ప్రమీలమూర్తి, జెడ్‌పిటిసి పాలె జయరాంనాయక్, మండల అగ్రిచైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, ఎఒ మహబూబ్‌బాష, తహశీల్దార్ రంగనాయకులు, ఎంపిడిఒ రఘునాథగుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎఒ మహబూబ్‌బాష మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతుకు ఈ క్రాప్‌బుకింగ్ చేపట్టాలని అదేవిధంగా ఈ క్రాప్‌బుకింగ్ వల్ల కలుగు ఉపయోగాలను వివరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలోని ఆర్‌బికె సిబ్బంది, విఆర్ఒలు, సర్వేయర్లు కలిసికట్టుగా ఏర్పడి రైతులకు ఈ క్రాప్‌బుకింగ్ చేయాలన్నారు. అనంతరం ఎంపిపి, జెడ్‌పిటిసి, మండల అగ్రిచైర్మన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆర్‌బికె సిబ్బంది, విర్ఒలు, సర్వేయర్లు, పూర్తిగా బాధ్యత వహించి రైతులకు తగు నాయ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రణతి, ఆర్‌బికె సిబ్బంది, విఆర్ఒలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఘనంగా చిన్నసరిగెత్తు

శెట్టూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త : మండలం వివిధ గ్రామాల్లో ఘనంగా పీర్ల పండుగ సంబంధించిన చిన్నసరిగెత్తు ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. స్వామివారికి మొక్కుబడులు చెల్లించి తమ కోర్కెలను స్వామివారికి తెలపడం జరిగింది. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శెట్టూరు మండలం పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

చిన్న సరిగేతు నిర్వహిస్తున్న దృశ్యం

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా వుండండి సర్పంచ్ వనిత

పరిసరాలను శుబ్రం చేస్తున్న గ్రీన్ అంబాసిడర్‌లు

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 06 ప్రభాతవార్త, : మండలంలోని యస్ కోడాపురం పంఛాయితీలోని కోనాప రంలో వర్షాలు ఎక్కువగా వస్తుండ టంతో ప్రజలు సీజనల్ వాదులపట్ల అప్రమత్తంగా వుండాలని సర్పంచ్ మల్లెల వనిత అన్నారు.ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలలో శుబ్రతపాటించి ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని అన్నారు.పరిసరాల్లో అపిశుబ్రంగా వుంచుకొంటే సచివాలయ సిబ్బంది నోటీసులు ఇవ్వాలని అన్నారు.అనంతరం అజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుబ్రంగా వుంచుకోవాలని గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు

ఘనంగా రంజాన్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

గుంతకల్లు టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త : లెజండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రంజాన్ జన్మదిన వేడకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీఒ రవీంద్ర, మున్సిపల్ కమీషనర్ బండి శేషన్నతో తన మిత్రబృందం మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పదేళ్లుగా రక్త సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ వందలాది మంది ప్రాణాలు కాపాడారని వక్తలు కొనియాడారు. మస్తానయ్య దర్గా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం రక్తదానంతో పాటు దోనిముక్కలరోడ్డులోని కస్తూరిబా గాంధీ పాఠశాల బాలికలతో కలిసి పలు రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఆర్ హనుమంతు, లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి బి.హనుమంతు, గోపి బ్లడ్‌బ్యాంకు నిర్వాహకులు గోపాల్‌రెడ్డి, వివిధ బ్లడ్ ఆర్గనైజేషనర్లు పాల్గొన్నారు.

యాచకుని మృతదేహానికి అంతిమసంస్కారాలు

మృతదేహాన్ని తీసుకెళుతున్న దృశ్యం

గుంతకల్లు టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త : గుర్తుతెలియని యాచకుని మృతదేహానికి ఆ నలుగు రు సేవా సమితి ఆధ్వర్యంలో అంతిమసంస్కారాలు నిర్వహించారు. రైల్వేస్టేషన్ ముందు శుక్రవారం యాచకుడు (55) మృతి చెందాడు. స్థానికులు ఒన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు ఆ నలుగురు సేవా సమితి వారి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు మృతదేహానికి పాత గుంతకల్లులోని హిందూస్మశానవాటిలో శనివారం అంతిమసంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్, సభ్యులు చక్రపాణి, రవీంద్ర, రాజశేఖర్, చంద్రమౌళి, భరత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

కొల్లు రవీంద్రకు ఘనస్వాగతం పలికిన గిరిధర్‌గౌడ్

విమానాశ్రయంలో మాజీ మంత్రికి స్వాగతం పలుకుతున్న గిరిధర్‌గౌడ్

గోరంట్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, ప్రస్తుత టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్రకు జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మండల ఈడిగ సంఘం అధ్యక్షులు గిరిధర్‌గౌడ్ బెంగుళూరు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. అనంతపురంలోని ఒక వివాహానికి హాజరయ్యేందుకు బెంగుళూరు నుండి రోడ్డు మార్గాన అనంతపురం వెళుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్రకు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిధర్‌గౌడ్ బొకేలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుంటిమద్దిరంగయ్య, బోయ సాధికారసమితి అధ్యక్షులు, మాజీ జిల్లా చైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర కురబ సాధికారక అధ్యక్షులు రమణ, రాష్ట్ర వడ్డెర సాధికారత సమితి అధ్యక్షులు వడ్డె వెంకట్, పోతులయ్య, బెస్త నాగరాజు, పాల్గొన్నారు.

108లో మహిళ ప్రసవం

108లో మహిళ ప్రసవించిన దృశ్యం

గోరంట్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త : మండలంలోని వెంకటరమణపల్లి గ్రామానికి చెందిన అనితమ్మ పురిటి నొప్పులతో ఇబ్బంది పడుతుండగా ప్రథమ చికిత్స నిమిత్తం గోరంట్ల ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమెకు పురిటినొప్పులు అధికం కావడంతో మెరుగైన వైద్యం కోసం 108లో హిందూపురం తరలిస్తున్న నేపథ్యంలో మార్గమధ్యంలోని రాచ పల్లి వద్ద అనితమ్మకు పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది ఇఎంటి రామాంజినేయులు, పైలెట్ సందీప్, తదితరులు 108లోనే మహిళకు సుఖప్రసవం చేయడంతో మగబిడ్డ జన్మించినట్లు తెలిపారు. తల్లీబిడ్డ క్షేమంగా వున్నారని వారిని హిందూపురం జిల్లా ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు.

ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడమ్మా...

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త

చౌడేశ్వరీ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

బుక్కపట్నం చెరువు అనునిత్యం ఇలాగే నిండు కుండలా ఉండి పాడి పంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడమ్మ... అంటూ తెదేపా పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ చౌడేశ్వరీదేవికి మరియు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం బుక్కపట్నం మండల కేంద్రంలోని బుక్కపట్నం చెరువు కట్ట వద్ద గల చౌడేశ్వరీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ, భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులతో జిల్లాలోనే అతిపెద్ద చెరువైన బుక్కపట్నం చెరువు నిండుకుండలా మరిందని, ఈ చెరువు ఆయ కట్టు క్రింద వేలాది ఎకరాలు సాగు అవుతాయన్నారు. అలాగే అధిక వర్షపాతం వలన నదులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రైతు సంఘం కార్యదర్శి సామకోటి ఈశ్వరయ్య, మాజీ వార్డుమెంబర్ షామీర్ బాషా, కేశవ, వాల్మీకి కడ్డీల గంగాద్రి, సుధాకర్, నాగరాజు, లింగమయ్య, సురేంద్ర, ప్రసాద్, కేశప్ప, మల్లికార్జున, నాని, బాబు, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో గంగపూజ చేస్తున్న దృశ్యం

బందల దొడ్డి ఏర్పాటు

పసువుల దొడ్డెను ఏర్పాటు చేసిన దృశ్యం

విడనకల్లు, ఆగస్టు 6 (ప్రభాతవార్త) : మండల కేంద్రములో నూతనంగా బందల దొడ్డిని సర్పంచ్ చంద్ర శేఖర్ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా శుక్రవారం ఏర్పాటు చేశారు. పట్టణంలో పశువులు ప్రధాన రహదారులపైనే సంచరిస్తూ.. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కొంత మంది పశువులను ఇలా రోడ్డుపై వదిలేయడంతో రోడ్లపైనే సేద తీరుతున్నాయి. బస్టాండ్ నుంచి అండేద్కర్ సెంటర్, అదే విధంగా జాతీయ రహదారిలో పదుల సంఖ్యలో రోడ్డుకు ఇరువైపులా పశువులు కూర్చుకుంటున్నాయి. మిగిలిపోయిన కూరగా యలు రోడ్ల వెం పడేడంతో ఆ ప్రాంతంలో కూడా పశువులు సంచరిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిస్తున్నాయంటూ పంచాయతీకి ఫిర్యాదులు అందడంతో పశువులు ఉంచడానికి తాత్కలికంగా బందలదొడ్డి ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శ

హార్ఘర్ తిరంగా వేడుకలకు సాగర్ సిమెంట్స్ విరాళం

- రూ.50వేలు చెక్కు డిఆర్ఓకు అందజేత

డిఆర్ఓకు హార్ఘర్ తిరంగాకు విరాళం అందజేస్తున్న సాగర్ సిమెంట్ ప్రతినిధులు

అనంతపురం (కలెక్టరేట్), ఆగస్టు 6 ప్రభాతవార్త

జిల్లాలో హార్ఘర్ తిరంగా వేడుకల నిర్వహణ కోసం సాగర్ సిమెంట్స్ రూ.50వేలు విరాళం ప్రకటించింది. ఇందుకు సంబంధించిన చెక్కును శనివారం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసన్ డిఆర్ఓ గాయత్రిదేవికి ఆమె కార్యాలయంలో అందజేశారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని స్మరించుకుంటూ జరుపుకుంటున్న హార్ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని శ్రీనివాస్ తెలిపారు. హార్ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సాగర్ సిమెంట్స్ సంస్థ ముందుకు రావడాన్ని డిఆర్ఓ గాయత్రి దేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం నాగరాజురావు, జిల్లా పర్యటక అధికారి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఎస్కేయూలో అర్హత లేనటువంటి వ్యక్తికి ప్రిన్సిపాల్‌గా నియమించారు

- ఎఐఎస్ఎ నాయకులు

ఎస్కేయూ, ఆగస్టు 6 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఎఐఎస్ఎ నాయకులు

ఎస్కేయూనివర్సిటీలో ఉన్నటువంటి బిఇడి కళాశాల గుర్తింపు కొరకు గతంలో అర్హత లేనటువంటి వ్యక్తికి ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ వాటికి సంబంధించిన పత్రాలను ఎస్సిటిఈకి పంపడం జరిగింది. ఈ సందర్భంగా వర్సిటీ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో విశ్వ విద్యాలయంలోని బిఈడి కళాశాలను రద్దు కాకుండా చూసి నిబంధనలకు విరుద్ధంగా నియమించినటువంటి ఎస్కేయూ బిఇడి ప్రిన్సిపాల్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించి విద్యార్థులకు రానున్న రోజులోల బిఇడి అభ్యసించే వీలు కల్పించాలని యూనివర్సిటీలో పరిపాలన భవనం దగ్గర గల డా.బిఆర్.అంబేద్కర్‌కి ఎఐఎస్ఎ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, గురుమల్లేష్, అబ్బాస్ పాల్గొన్నారు.

హార్ ఘర్ తిరంగా వేడుకలు ప్రారంభం

సమావేశంలో మాట్లడుతున్న ఎంపిపి సునీత

బుక్కరాయసముద్రం ఆగష్టు 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శిద్దరాంపురం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం హార్ ఘర్ తిరంగా వేడుకలను ఎంపిపి డి సునీత విద్యార్థులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు 75 ఏళ్ల స్వాతంత్రాన్ని స్మరించుకుంటూ జరుపు కుంటున్న హార్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వాములు కావాలన్నారు. అనంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలనుండి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సునీత తోపాటు ఎంపిడిఓ తేజోత్స్న, పసులూరు గ్రామ సర్పంచు కల్పనరెడ్డి,వైసిపి నాయకులు బుల్లే నారాయణస్వామి, నాగముని,పాఠశాల ఉపాధ్యాయులు ,గ్రామ కార్యదర్శి, సచివాల సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

కొర్రపాడు పిహెచ్‌సిలో ఆరోగ్యకమిటి ఏర్పాటు

బుక్కరాయసముద్రం ఆగష్టు 6 ప్రభాతవార్త

కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపిపి సునీత

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం ఆరోగ్యకమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో కమిటీ చైర్మన్‌గా ఎంపీపీ సునీత,కన్వీనర్ డాక్టర్ శ్రీహర్ష,కమిటి సభ్యులుగా వండ్రల తహశీల్దార్,ఎంపిడిఓ,కొర్రపాడు గ్రామ సర్పంచు కామాక్షి, కెకెఅగ్రహారం సర్పంచు దుర్గమ్మ,కొర్రపాడు భాస్కర్‌రెడ్డి,అంజినరెడ్డి చెదుళ్ళ ఎంపిటీసీ,నాగ రోటరీపురం వీరిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది,ఈ సందర్భంగ ఎంపిపి మాట్లడుతు హస్పిటల్ లో సాధారణ ప్రసావాలు ఎక్కవగా జరగాలన్నారు.ఒపి కేసులు పెరగాలన్నారు.ఇప్పటివరకు ఆసుపత్రిలో అన్ని సేవలు ప్రజలకు అందిస్తున్నందుకు వైద్యసిబ్బందిని అభినందించారు.ఆగష్టు 15 తేది తరువాత ఆసుపత్రి లో ఫ్యామిలీ డాక్టరును ఏర్పాటు చేయనున్నారు.

టాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెంట్స్ సమావేశం

అనంతపురం ఆగష్టు 6 ప్రభాతవార్త)

నేడు నగరంలోని మూడవ రోడ్డులో జీఆర్ ఫంక్షన్‌లో అనంతపురం జిల్లా శ్రీ సత్యసాయి జిల్లాల టాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెంట్స్ సమావేశం ఆదివారం జరుతుందని సీనియర్ టాక్స్ ప్రాక్టీషనర్ అండ్ కన్సల్టెంట్ చిన్నారావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్య క్రమంలో భాగంగా అనంతపురం జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లా, అనంతపురం నగరం ధర్మవరం పట్టణాలకు సబంధించిన కమిటిల ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆయన తెలిపారు. క్లయింట్లకు , వాణిజ్య పన్నుల శాఖల మధ్య సమన్వయం చేయడంలో టాక్స్ కన్సల్టెంట్ ప్రాక్టీషనర్స్ పాత్ర కీలమైనదని అన్నారు. జి ఎస్టీలో కాలానుగుణంగా వస్తున్న కొత్త పాలసీలపై రాష్ట్ర స్థాయి సీనియర్‌లు తమ ప్రసంగాల దావఱ అవగాహన కార్యక్రమం ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పండ్ల తోటల పెంపకంపై వెబినార్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో శనివారం పండ్ల తోటల పెంపకంలో ఆధునిక ప్రవర్ధన పద్ధతులు అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. ఈ వెబినార్‌కు ప్రధాన వక్తలుగా డా.మనోహర్‌లాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్, మేవార్ యూనివర్సిటీ, డా.వై.సుదర్శన్, డీన్, అగ్రికల్చర్, హార్టికల్చర్ విభాగం, మేవార్ యూనివర్సిటీ, చిత్తోర్‌గర్, రాజస్థాన్ వ్యవహరించడం జరిగింది. మైక్రో ప్రొపగేషన్ ద్వారా పండ్ల మొక్కల పెంపకం పద్ధతులు (ఉదాహరణ అరటి, బొప్పాయి, నిమ్మజాతి రకాలు, అనస) లశునాలు, పిలక మొక్కలు, లేయరింగ్ ద్వారా మొక్కలను ఎలా ఉత్పత్తి చేయవచ్చో, మనోహర్‌లాల్ వివరించారు. సుదర్శన్ ప్రసంగంలో అరటి, జామ, బొప్పాయి, పనస పండ్లలో నూతన హైబ్రిడ్ రకాలు, వాటి సాగు గురించి తక్కువ విస్తీర్ణంలో ఏ విధంగా ఎక్కువ మొక్కలు వేయవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.డి.నాగలింగారెడ్డి, సూపర్ న్యూమరరీ ప్రిన్సిపాల్ మక్బుల్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్ శశాంకమేళి, వెబినార్ సమన్వయ కర్త డా.పి.అమృతలక్ష్మి, కార్యదర్శి బి.మనోహర్‌రెడ్డి, కార్యనిర్వహక బృందం డా.రఘురాములు, డా.అక్బర్ బాషా, డి.స్వామి శేఖర్, డా.శ్రీదేవి, డా.శిష్టుప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

దైవంతో సమానంగా నిలుస్తున్న జగన్మోహన్‌రెడ్డి

- ప్రొబేషన్ డిక్లేర్ చేసిన ప్రభుత్వం సంబరాల్లో ఉద్యోగులు
- రామగిరి సచివాలయంలో జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

సంబరాలు జరుపుకుంటున్న సచివాలయ ఉద్యోగులు

పామిడి, ఆగస్టు 06 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివార్గల ప్రజల ఆర్థికాభివద్ధిని సాధించేందుకు చేయూత నందిస్తూ దైవంతో సమానంగా నిలుస్తున్నారని ఎంపిపి భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, మండల ముఖ్యనేత లావనూరు మధుసూదన్‌రెడ్డి పేరొ 7న్నారు. ప్రభుత్వం ఉద్యోగుల ప్రొబేషన్ డిక్లేర్ చేయటంతో 'థాంక్యూ సిఎం సార్' కార్యక్రమంలో బాగంగా శనివారం మండల పరిదిలోని రామగిరి సచివాలయ ఉద్యోగులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయటంలో తండ్రి వైఎస్ఆర్‌ను మించిన తనయుడిగా గుర్తింపు పొందిన జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. జగనన్న మాట తప్పడు మడమ తిప్పడని తెలియజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నవరత్నాలను వంద శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించాలన్న ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించి వాలంటరీ వ్యవస్థ ద్వార అన్ని సేవలను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రభుత్వ పథకాలను ప్రజల ధరికి చేరుస్తూ సచివాలయ ఉద్యోగుల ప్రొబేషన్ డిక్లేర్ చేయటమే ఇందుకు నిదర్శనం అన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగులు అధికారులు, ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, గుత్తి ఆత్మా కమిటీ చైర్మెన్ సోమశేఖర్, ఎంపిటిసి సభ్యులు మజ్జిగ రాజశేఖర్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సార్వత్రిక ఎన్నికలు

ఎన్నికలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించడం కోసం సార్వత్రిక ఎన్నికలుచాలా రస వత్తరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎజిఎం సుబ్బారెడ్డి, ప్రసంగిస్తూ.. విద్యార్థులకు రాజ్యాంగం పట్ల గౌరవ, మర్యాద, అభిమానాలతోపాటుగా విద్యార్థి దశ నుండే బాధ్యతను కలిగి ఉండాలని ప్రోత్సహించారు. కోఆర్డినేటర్ తిరుమలేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలలో విద్యార్థుల మధ్య అభిప్రాయ బేదాలు లేకుండా ఇచ్చిన సదావకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రిన్సిపాల్ పర్విన్‌భాను మాట్లాడుతూ.. ఎన్నికలలో పోటీ చేసిన విద్యార్థులను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. డీన్ చంద్రమోహన్, పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులతోపాటు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర బృందాలు ఉత్సాహవంతంగా పాల్గొని వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

ఘనంగా రాజ్యసభ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్ జన్మదిన వేడుకలు

అన్నదానం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో

అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎంపి రాజ్యసభ ఇమ్రాన్‌ప్రతాప్ గారిహి 34వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు శాలి దాదా గాంధీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేకెకట్ చేసి వారు మాట్లాడుతూ.. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గారిహి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇమ్రాన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయనకు పత్రికా ముఖంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల ఫకృద్దీన్, బిసి సెల్ అధ్యక్షులు రామ్‌చరణ్‌యాదవ్, రుద్రంపేట కన్వీనర్ శర్మాస్‌వలి, జిల్లా నాయకులు మసాలా రవి, యూత్‌కాంగ్రెస్ నాయకులు కొర్రపాడు పరమేశ్వర్‌రీతెడ్డి, జాఫర్ తదితర నాయకులు కార్యకర్తలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని జాతీయ మైనార్టీ అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సెలవు దినాలలో కూడా సేవలు

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఇంటి పన్ను, నీటి పన్ను, ఖాళీ జాగా పన్నులను చెలి ంచడానికి అనంతపురం నగర ప్రజలకు సెలవు దినాలలో సైతం (ఆదివారం) రోజున నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన పన్ను వసూళ్ల కౌంటర్లలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పని చేయబడునని, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ భాగ్యలక్ష్మి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఓపన్ యూనివర్సిటీ డిగ్రీ అడ్మిషన్లకు గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

డా.బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం (నగర పాలక సంస్థ కార్యాలయం పక్కన) బిఎ, బికాం, బిఎస్సీ డిగ్రీ కోర్సులలో ప్రవేశం కొరకు చివరి తేది 16గా నిర్ణయించడం జరిగిందని, ఒక ముఖ్య ప్రకటన ద్వారా తెలియజేశారు. మహిళ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.లక్ష్మీరంగయ్య ప్రకటించారు. ఇంటర్, ఓపన్ ఇంటర్, ఐటిఐ, నర్సింగ్, పాలిటెక్నిక్, డిప్లమో, 10+2 పాసైన వారందరూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా ద్వితీయ, తృతీయ సంవత్సరం ట్యూషన్ ఫీజు చెలి ంచువారు ఆగస్టు 16లోగా చెల్లించవలెనని తెలియజేశారు. ఇతర వివరములకు 08554-245908, 9490121294లో సంప్రదించాలన్నారు.

డప్పు చర్మ కళాకారులకు కొత్త పెన్షన్లు పంపిణీ

అమడగూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండలంలోని చిన్నగానిపల్లి పంచాయతీలోని దాదాపు 20 మందికిపైగా డప్పు, చర్మకళాకారులకు కన్వీనర్ శేషురెడ్డి చేతులు మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సరస్వతి, ఎంపిటిసి నారాయణ, శంకర, పుల్లేటి వెంకటరమణ, రాసోరిపల్లి గంగులప్పా, ఆంజనేయులు, రాఘవ, సంజీవ, తిప్పన్న, రామాంజులు, గంగులప్పా, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

పెన్షన్లు అంద చేస్తున్న దృశ్యం

మున్సిపల్ క్వార్టర్స్‌ను పరిశీలించిన కమిషనర్

పర్యటిస్తున్న కమిషనర్ భాగ్యలక్ష్మి

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త

అనంతపురంలోని 21వ డివిజన్‌లోని అంబేద్కర్ నగర్ రోడ్లు కాలువలను, మున్సిపల్ క్వార్టర్స్‌ను నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను వివరిస్తున్న కార్పోరేటర్ సాకే చంద్రశేఖ, వైఎస్ఆర్ సిపి నాయకులు మున్సిపల్ అధికారులు 33వ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గంపమల్లయ్య కొండపై ప్లాస్టిక్, చెత్తా చెదారం శుభ్రం

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త

గంపమల్లయ్య కొండపై ప్లాస్టిక్, చెత్తను శుభ్రం చేస్తున్న దృశ్యం

గంపమల్లయ్య కొండపై ప్లాస్టిక్, చెత్తను రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో సభ్యులు భక్తులు కలిసి స్వచ్ఛందంగా శుభ్రపరిచారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రఖ్యాత పుణ్యక్షేత్రం గంపమల్లయ్య కొండపై అందరూ చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే ఈ క్షేత్రంపైన భక్తులకు సౌకర్యాలు మెరుగు పర్చాలన్నారు. కనీసం తాగు నీరు కోనేరు బాత్‌రూమ్స్ నిర్మించి ప్రపంచానికి తెలిసేలాకొండను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపి, మంత్రులు పట్టించుకోని సౌకర్యాలు మెరుగు పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విమోచన సమితి అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి, వసంత్‌కుమార్, ప్రవీణ్, కోటేశ్వరరావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కొల్లు రవీంద్రకకు స్వాగతం పలికిన టీడీపీ నేతలు

కొల్లు రవీంద్రకు పూల బొకేను అందిస్తున్న టీడీపీ నేతలు

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

మాజీ మంత్రి కొల్లు రవీంద్రకు జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా శనివారం మాసి నేని గ్రాండ్ హోటల్‌లో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు, అనంతపురం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దేగల కృష్ణమూర్తిలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువాతో సన్మానించి, పూల బొకేను అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెంద్రాయుడు, చిరంజీవి, పెద్దన్న పాల్గొన్నారు.

గర్భణీ స్త్రీలకు తల్లిపాలపై అవగాహన సదస్సు

ఆత్మకూరు ఆగష్టు 6 ప్రభాతవార్త

గర్భణీస్త్రీలకు తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

తల్లి పాల వారోత్సవాలల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుప్రతిలో శనివారం మెడికల్ కాలేజ ్ యెస్‌పిఎమ్ డిపార్మెంట్ హెచ్ఓడి డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో గర్భణీ స్త్రీలకు తల్లిపాలు ఆవశ్యకతపై తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలుపై వివరించడం జరిగింది.బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు పాలు పట్టాలని ముర్రపాలు తప్పనిసరిగా తాపించాలని తెలియజేశారు. బిడ్డకు 6 నెలలు వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు.బిడ్డకు పాలు ఇవ్వని తల్లులల్లో ఎక్కువ శాతం రొమ్ము క్యాన్సర్‌కు గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు.తల్లి పాలు తల్లి,బిడ్డకు చక్కటి అనుబంధానికి దోహదపడుతుంది అని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మధుసూదన్,ప్రభుత్వ డాక్టర్లు అరుణ,డా.నిహారిక, డా,సుమన, ప్రియాంక,శ్రావణి,సునీల్‌కుమార్, రజిత, గౌతమి పాల్గొన్నారు.

ఏ.కొత్తపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

కార్యక్రమంలో పాల్గొన్న గర్భవతులు, పిల్లల తల్లులు

అమడగూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొత్తపల్లి ఐసిడిఎస్ కేంద్రంలో శనివారం సిఐడిఎస్ కార్యకర్త పి.అరుణ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు అనేక సంక్షేమ పథకాలతో గర్భవతులకు బాలింతలకు పుట్టిన బిడ్డ నుండి మంచి పౌష్టికాహారం అందిస్తుందని వాటి వల్ల తల్లితో పాడు బిడ్డ కూడా ఆరోగ్యవంతులుగా వుంటారని తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7వతేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఐసిడిఎస్ కార్యాలయాల్లో జరుగుతున్నాయని ప్రతి తల్లి పుట్టిన ప్రతి బిడ్డకు పుట్టిన అరగంట తరువాత నుండి తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని వాటి వల్ల తల్లీ బిడ్డ సురక్షితంగా మంచి ఆరోగ్యంగా వుంటారని వీటివల్ల మాతాశిశు మరణాలు నివారించవచ్చని ఆరు నెలల తరువాత బిడ్డకు మంచి పోషక పదార్థాలు అందిస్తే బిడ్డ ఆరోగ్యం బాగా మెరుగుపడుతుందని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రవణమ్మ, అంజలి, చందన, నాగేశ్వర, అనురాధ, గౌతమి, లక్ష్మీనరసమ్మ, గ్రామస్తులు, పాల్గొన్నారు.

రెండవరోజు సాగిన మగ్గాల తనిఖీ

యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త

యాడికి పట్టణంలోని నేత కార్మికులు నేతన్న నేస్తం కోసం దరఖాస్తు చేసుకున్న మగ్గాలను రెండవ రోజు చేనేత జౌళిశాఖ ఎడిఓ పూల శ్రీనివాసులు తనిఖీ చేశారు. నారాయణస్వామికాలనీ, రాఘవేంద్రకాలనీ పలు చోట్ల వున్న లబ్దిదారుల ఇళ్ల వద్దకు స్వయంగా వెళ్లి సొంత మగ్గం వుందా లేదా అని పరిశీలించారు. కొత్తగా మొత్తం 500మంది లబ్దిదారులు నేతన్న నేస్తం పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. పరిశీలన అనంతరం 8వతేదీ తరువాత తుది లబ్ధి దారుల జాబితా వివరాలు తెలపనున్నట్లు ఎడిఓ పూల శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి సచివాలయం-2 వెల్ఫేర్ అనిత పాల్గొన్నారు.

లబ్దిదారుని మగ్గం పరిశీలిస్తున్న ఎడిఓ పూల శ్రీనివాసులు, వెల్ఫేర్ అనిత

ఎంపి గోరంట్లమాదవ్‌ను సస్పెండ్ చేయాలి

-బండారు శ్రావణీశ్రీ

రాస్తారోకో చేస్తున్న టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం ఆగష్టు 6 ప్రభాతవార్త

ఎంపి గోరంట్లమాదవ్ ను పార్టీ,ఎంపి పదవి నుండి సస్పెండు చేయాలని తెలుగుదేశం పార్టీ శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ ఆధ్వర్యంలో శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో తాడిపత్రి-అనంతపురం రహదారిలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగ వారుమాట్లడుతు భారతదేశానికి కళంకితం తెచ్చిన ఎంపీ గోరంట్ల మాధవ్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్‌చేశారు.వైసీపీ అధ్యక్షులు జగన్‌రెడ్డి స్వతహాగా నేర స్వభావం కలవాడు కాబట్టే ఆ పార్టీలో నేరస్తులు,రేపిస్టులు, దొంగలు, ఖూనికోరులకు ప్రాధాన్యతెచ్చి పదవులు కట్టబెడుతున్నారు.గోరంట్ల మాధవ్ చేసిన గలీజు పనికి పార్లమెంటులో మన రెండు తెలుగు రాష్ట్రాలు ఎంపీలు మిగతా రాష్ట్రాల ఎంపీల ముందు సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తోంది బాధ్యతాయుతంమైన ప్రజా ప్రతినిధులుగా ఉండి గతంలో మహిళలతో అసభ్యంగా మాట్లడిన వారికే మంత్రి పదవులు కట్టబెట్టారు. ఎంపి మాదవ్ పై ఏం చర్యలు తీసుకుంటారో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు చెప్పాలన్నారు.ఇలాంటి వారికి పార్లమెంటులో అర్హత లేదన్నారు. లోక్ సభ స్పీకర్ మాధవ్‌ని భర్తరఫ్ చేయాలి.అనంతరం పోలీసులు వారిని అరెస్టుచేసి పోలీసుస్టేషన్‌కు తరలించి సొంత పూచికత్తు పై విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుపుల హనుమంతురెడ్డి, దండువారిపల్లి ఆదినారాయణ,మల్లికార్జునరెడ్డి, రమేష్, జొన్న రామయ్య, పొడరాళ్ళ రవీంద్ర,చితంబరిదొర,కోటేశ్వర, ఆదిశేషయ్య, రంగమ్మ,రామక్రిష్ణారెడ్డితోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చుండూరు అమరవీరులకు నివాలర్పించిన మాలమహానాడు నేతలు

చుండూరు అమరవీరులకు నివాలర్పిస్తున్న మాలమహానాడు నేతలు

అనంతపురం రూరల్,ఆగస్టు06ప్రభాతవార్త:

గుంటూరు జిల్లా చుండూరు గ్రామంలో అగ్రవర్ణల చేతిలో హత్యకు గురైన అమరవీరలకు జిల్లా మాలమహానాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గడ్డం మూత్యాలప్ప ఆధ్వర్యంలో నేతలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేచి నివాలర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా చుండూరు గ్రామంలో 1991 సంవత్సరంలో దళిత,గిరిజనులు అభివృద్ధి చైతన్యవంతమైన అటువంటి వారిని చూవి ఓర్వలేక అదే గ్రామానికి చెందిన అగ్రకులాలు దాదాపుగా 10 మంది మాలలనీ అత్యంత కిరాతంగా హత్య చేసి వారిని గొనేసంచులలో మూటకట్టి తుంగభద్ర నదిలో పడేసి నేటికి 30 సంవత్సరాలు అయిన సందర్భంగా మృతి వీరులకు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ శనివారం బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నేతలుఓబులేసు,ఓబులరాజు,నరేష్,వెంకటేశులు, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, రాము,సోము,విజయ్,నిర్మాల,పెద్దన్న,తిరుపాలు, మల్లేష్ పెద్ద ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల సంక

ఇది జగనన్న ప్రజా సంక్షేమ ప్రభుత్వం - ఎమ్మెల్యే

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వ సంక్షేమాల బాహుట ప్రతి చోటా ఎగురుతోందని, ఇది మంచి శుభ పరిణామ మని ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఆకులేడు,మదిరేపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకులేడు గ్రామంలోని ఎం.లక్ష్మిదేవి ఇంటికి వెళ్లి రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాసిన లేఖను వారికి చూపిం చారు. అందులో వారికి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్ఆర్ పంటల భీమా ద్వారా 25,200, వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా 40,500, వైఎస్ఆర్ భీమా 5లక్షలు, వైఎస్ఆర్ ఆసరా 21,532, వైఎస్ఆర్ సున్నా వడ్డీ 5127, వైఎస్ఆర్ పింఛన్ కానుక 80,000 మొత్తం ఆ కుటుంబానికి 6,72,205రూపాయలు లబ్ది చేకూరిందన్నారు. వైఎస్ఆర్ భీమా 5 లక్షలు రావడం వల్ల తమ కుటుం బం రోడ్డున పడకుండా నిలబడిందని, జగనన్న దేవుడి లా ఆదుకున్నాడని వారు తెలిపారు. జీవితాంతం జగనన్నకు రుణపడి ఉంటామని వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల కష్టాలు తీర్చే జగనన్నకు తామంతా తోడుగా ఉన్నామని, ప్రజ లంతా ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. ఇవన్నీ చూడని పచ్చ మీడియా ఈ రోజు మొదటి పేజీలో సగానికిపైగా వార్తలన్నీ జగనన్నకు వ్యతిరేకంగా రాశారని వారు ఆరోపించారు. మాది నిక్కార్చైన మీడియా అని చెప్పుకునే వారు అంత విషయం ఎలా కక్కుతున్నార న్నారు. ఇక ఢిల్లీ స్థాయిలో సంక్షేమ పథకాలు ఆపేందు కు కుట్రలు పన్నుతున్నారన్నారు. అందుకే జగనన్న ప్రజలనే నమ్ముకున్నారని, మీరే ఆశీర్వదించాలని, దుష్టచతుష్టయానికి బుద్ధి వచ్చేలా మళ్లీమళ్లీ గెలిపించా లని కోరారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ఇంటిం టికీ వెళ్లి ప్రజలందరికీ సంక్షేమ పథకాలు వివరిస్తూ పలకరించారు. వారు చెబుతున్న సమస్యలను రాసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోకి రాగానే ప్రజలందరూ పెద్దఎ త్తున మహిళలు మంగళహారతు లతో స్వాగతంపలికారు. ఈకార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఆలూరు ఎరిస్వామిరెడ్డి, ఆకులేడు రామచంద్రారెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, వడ్డే రామాంజినేయులు, సర్పంచు సుభాషిని, ఎంపిటిసి మొరార్జి, మదురేపల్లి రవీంద్రరెడ్డి, తరిమెల భాస్కర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలకుమారి, ఈఓఆర్డి శివనారాయణరెడ్డి, ఏపిఎం నారాయణస్వామి, ఎంఇఓ నరసింహరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ శ్రీనివాసులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిసిలకు గుర్తింపునిచ్చిన పార్టీ టీడీపీ

- జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి

మాట్లాడుతున్న మాజీ మంత్రి కొల్లురవీంద్ర , హాజరైన బిసి సంఘాల నాయకులు

పెనుకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బిసిలకు రాజకీయంగా గుర్తింపును ఇచ్చిందని తెలుగు దేశం పార్టీకి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి అధ్యక్షతన పెనుకొండ పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద బిసి కులాల ఆత్మీయ సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిసి సాధికార అధ్యక్షులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి మాట్లాడుతూ.. బడుగుల బలహీన వర్గాల కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు పార్టీ లోను, ప్రభుత్వంలోనూ బిసిలకు ప్రధాన్యత కల్పించిన పార్టీ టీడీపీ నేనన్నారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. చట్టసభల్లో ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రజా ప్రతినిధులు కొందరు సమ సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తూ ఉండడం సిగ్గుచేటు అన్నారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ అసభ్యకరంగా మహిళలు వేదించడం బాధాకరం అన్నారు. వైసీపీ పార్టీలో ఇలాంటి పనికి మాలిన వారికి పదవులు ఇచ్చి ప్రోత్సహించడం ఆ పార్టీకి తగునన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బోయ సాధికారిక కన్వీనర్ వడ్డే వెంకట్, గాండ్ల సాధికారిక కన్వీనర్ విశాలాక్షి, రాష్ట్ర సాధికారిక శాలివాహన కన్వీనర్ పోతులయ్య, దేవాంగ కన్వీనర్ పల్లాకుమార్, వక్కలిగా కన్వీనర్ పాండురంగప్ప, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బేవనహల్లి ఆనంద్, ఉమ్మడి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు రంగయ్య, ఆవుల కృష్ణా, ప్రధాన కార్యదర్శిలు మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసి ఆత్మీయసమావేశానికి బిసినాయకులు డుమ్మా..! : పెనుకొండ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిసి కులాల ఆత్మీయ సమావేశానికి కొందరు సీనియర్ బిసి నాయకులు డుమ్మా కొట్టారు. పార్టీలో అత్యంత కీలకంగా వ్యవహరించిన కొందరు నాయకులు సమావేశానికి ఆహ్వానించలేదని సమాచారం. సోమందేపల్లి మండలానికి చెందిన వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన చంద్ర ఉప్పర సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి వెంకటరమణ, పెనుకొండ మండలంలోని గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణరెడ్డి రొద్దం మండలానికిచెందిన మరికొందరు పరిగి మండాలనికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు సైతం ఈ సమావేశానికి హాజరు కాలేదు. బిసి కులాల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి బిసిల నాయకుల్ని ఈ సమావేశానికి ఆహ్వానించక పోవడం గమనార్హం.

సచివాలయ ఉద్యోగుల సస్పెన్షన్

వాలంటీరుతో ఆరాతీస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి, ప్రభాతవార్త:

స్థానిక భగత్‌సింగ్ నగర్‌కు చెందిన వాలంటీర్ల విధుల కేటాయింపులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ల విధుల్లో నిర్లక్ష్యాన్ని గమనించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. ఒకరి బదులుగా మరొక వాలంటీరు విధులకు హాజరవడంపైనా, ఈ విషయాన్ని మూడు నెలలుగా కప్పిపుచ్చుతున్న పరిపాలనా కార్యదర్శి కల్పన, సంక్షేమ వార్డు కార్యదర్శి ఉషాలతలపై ఆయన విచారణకు ఆదేశించారు. దీంతో విచారణ చేపట్టిన కమిషనర్ ప్రాథమిక దర్యాప్తు మేరకు వారిద్దరినీ విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు.

గుమ్మఘట్ట మండలం బైరవాని తిప్ప ప్రాజెక్టును పరిశీలించిన ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

బిటిపి ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎస్పీ, తదితరులు

గుమ్మఘట్ట, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండలంలోని బైరవాని తిప్ప ప్రాజెక్టు (బిటిపి)ను శనివారం జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి పరిశీలించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటి మట్టం, పూర్తి సామర్థ్యం, ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద నీరు, దిగువకు 4 గేట్లు ద్వారా వెళ్తున్న నీటి వివరాలపై ఆరాతీశారు. ఎగువ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో బిటిపి లోకి వస్తున్న వరద నీటిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బిటిపి ప్రాజెక్టుకు దిగువన్ను లోతట్టు ప్రాంతాలు, పరివాహక ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయాలని గుమ్మఘట్ట, రాయదుర్గం, కణేకల్లు, బెళుగుప్ప, బొమ్మనహాళ్, తదితర పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న దిగువ, పరివాహక ప్రాంతాలలో ఎవర్నీ అనుమతించకుండా బంధోబస్తు చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీతోపాటు రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తితో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన ఇన్‌చార్జ్ కలెక్టర్

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.గంగారావు శనివారం అనంతపురం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు - ఎమ్మెల్యే

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎంఎల్ఎ తిప్పేస్వామి

గుడిబండ, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని సిసిగిరి గ్రామంలో స్థానిక సర్పంచు డిఎల్ యంజారేగౌడ్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాల గురించి ప్రజల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మీద పూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఒక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళినిరంగగౌడ్, ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, సర్పంచు డిఎల్ యంజరేగౌడ్, ఎంపిటిసిలు రామచంద్రప్ప, సుశీల, ఎంపిడిఓ నరేంద్రకుమార్, తహశీల్దారు మహబూబ్ పీరా, ఎస్ఐ సురేష్, విద్యుత్ ఎఈ విశ్వనాథ్, డీలర్లు కరేగౌడ్, మల్లేష్, వైసీపీ నాయకులు క్రిష్టప్ప, కొంకల్లు శివకుమార్, చిగతుర్పి హనుమంతరాయప్ప, రామచంద్ర, తౌసిఫ్, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జడ్జికి పుష్పగుచ్చాలు అందజేస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

హైకోర్టు జడ్జిని కలిసిన జిల్లా ఎస్పీ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎం.గంగారావుని జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం విచ్చేసిన స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఉన్న జడ్జికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

గుత్తివారి వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న కందికుంట



వివాహ రిసెప్షన్‌లో పాల్గొని వధువరులను ఆశీర్వదిస్తున్న కందికుంట

నల్లచెరువు, ఆగస్టు 6, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నూతన భక్తమార్కెండేయ స్వామివారి దేవస్థానంలో గుత్తి కృష్ణ వీరి కుమారులు విష్ణువర్ధన్, దీక్షితల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. కందికుంట వెంకటప్రసాద్‌తో పాటు మండల టిడిపి కన్వీనర్ రాజశేఖర్, మాజీ మండల కన్వీనర్ దాదం శివారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అశ్వర్థనాయుడు, ఎద్దుల అంజనప్ప, జక్కా లక్ష్మీనారాయణ, దేవలం వేణు పాల్గొన్నారు.

28 నుంచి ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్

మాట్లాడుతున్న మచ్చా రామలింగారెడ్డి

- ఐపిఎల్ తరహాలో కలర్ డ్రస్సులతో క్రికెట్ టోర్నీ

- 19లోపు ఎంట్రీలు ఇవ్వాలి - మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ట్రస్టు ఎపిఎస్‌డిటి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా వెటర్నన్స్ క్రికెట్ అసోషియేషన్ సహకారంతో అనంతపురం సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల కోసం ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ ఆగస్టు నెల 28వ తేది నుంచి అనంతపురం పట్టణంలో నిర్వహించడం జరుగుతుం దని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ట్రస్టు చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. అనంతపురంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో మచ్చా రామలింగారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్‌కు కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు పాల్గొనాలన్నారు. ఇందుకుగాను కల్ ద్రస్సులతో ఐపిఎల్ తరహాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కేవలం సెలవు రోజుల్లో మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నా రు. ఉద్యోగుల టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలు అందజేస్తామని బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఆల్ రౌండర్, మ్యాన్ ఆఫ్‌ది సిరీస్, ఫైనల్స్ మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌ప్రత్యేక అవార్డులు ఇవ్వడం జరుగు తుంది. ఆసక్తి ఉన్నవారు 19వ తేదీ సాయం త్రం 6 గంటల్లోను ఎంట్రీలు ఇవ్వాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యువతను మంచి పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దాలి

-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ,హాజరైన సంబంధిత అధికారులు, కమిటీ మెంబర్లు

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 06, ప్రభాతవార్త ప్రతినిధి:

నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి అనేది ఒక ఆస్తిలాంటి దని, స్థిరమైన ఆర్థిక అభివృద్ధికి ఇది అత్యంత అవసరమ ని, యువతను మంచి పారిశ్రామి వేత్తలుగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ కళాశాలల్లో చదువుతున్న యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించే విధంగా అన్ని శాఖల ఆధ్వర్యంలో ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో జరగబోయే సమావేశాల యందు కళాశాల ప్రిన్సిపాల్‌లు, డీన్, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా పొందిన పథకాలను సమావేశాల్లో చర్చించాలన్నారు. వేలా మందిత యువతకు ఇది మంచి అవకాశమని, సరైన రీతిలో వినియోగించడం ద్వారా నైపుణ్యాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వరల్డ్‌యూత్ ఇంగ్లిష్‌లోస్కిల్స్ డే-2022 అనేది బిల్డ్ బ్యాక్ ప్రాసెస్‌ను దృష్టిలో ఉంచుకొని 'జీవితం, పని, స్థిరమైన అభివృద్ధి కోసం అభ్యాసం, నైపుణ్యాల్లు అనే అంశాలపై దృష్టిసారించాలన్నారు. లేబర్ మార్కెట్‌లో మారుతున్న అవసరాలు, పెరుగుతున్న టెక్నాలజీ వినియోగం వంటివాటికి తగ్గట్టు మన యువతను ఉపాధి, వ్యవస్థాపక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి ఖయ్యుం, సోమశేఖర్ రెడ్డి, డిఆర్‌డిఎ ప్రతినిధి నరసయ్య, రవి, అనంతపురం మెప్మాపిడి విజయలక్ష్మి, ఎంప్లామెంట్ అధికారి కల్యాణి, ఎస్‌సి కార్పోరేషన్ ఈడి నాగన్న, లేబర్ ఆఫీసర్ సునీల్‌కుమార్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా సంబంధిత శాఖ అధికారులు, కమిటీ మెంబర్లు తదితరలు పాలొన్నారు.

అందరి సహకారంతోనే సుందర అనంత

కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్లు, కమిషనర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, అదనపు కమిషనర్ తదితరులు

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త

నగర పాలక సంస్థ పరిధిలోని వ్యర్థ పదార్థాలను అరికట్టుటకుగాను తడిచెత్త, పొడిచెత్తను వేరు చేయుటకు, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను డ్రైవేస్ట్ రి సైక్లింగ్ చేయుటకు బిన్‌టిక్స్ సంస్థ, ఆర్‌డిటి ట్రస్టు, అనంతపురం నగర పాలక సంస్థ జాయింట్ కలిసి ఈ ఘన పదార్థాలు వేరు చేయుటకు గాను వారు శానిటేషన్, ఎన్విరాన్‌మెంట్ సెక్రెటరీలు, వార్డు వాలెంటీర్లు అందరూ కలిసి బిన్‌టిక్స్ సంస్థ వారికి సహకరించి అనంతపురం నగరంను మన అనంత సుందర అనంతగా తీర్చి దిద్దుటకు గాను డోర్‌టు డోర్ డ్రైవేస్ట్ కలెక్షన్ చేయుట పద్ధతిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ బిన్‌టిక్స్ సంస్థకు పొడి చెత్తను సేకరించుట వలన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాములను రీసైక్లింగ్ చేయుటకు అవకాశము ఉన్నందు వల్ల, ప్రధాన కాలువలలో ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థములను విచ్చల విడిగా పారవేయకుండా అరికట్ట వచ్చునని సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు, కమిషనర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, అదనపు కమిషనర్, ప్రజారోగ్య అధికారి ఇన్‌చార్జ్ వార్డు శానిటేషన్, ఎన్విరాన్‌మెంట్ సెక్రెటరీలు, బిన్‌టిక్స్ సంస్థ, ఆర్‌డిటి సంస్థ వారు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల మాధవ్ కమ్మ సామాజిక వర్గంకి క్షమాపణ చెప్పాలి

- అనంతపురం జిల్లా కమ్మ సంఘం నేతలు

నిరసన తెలియజేస్తున్న కమ్మ సంఘం నేతలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ కమ్మ సామాజికవర్గానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని అనంతపురం జిల్లా కమ్మ సంఘం నేతలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అనంతపురం నగరంలోని కమ్మభవన్ నుంచి స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీనిర్వహించారు. కమ్మ సంఘం సభ్యులు అనంతపురం జిల్లాలోని అన్ని వర్గాలు అన్ని మతాలవారు సొంత అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటే, ఒక వ్యక్తి వల్ల కులాల మధ్య చిచ్చు రేపుతూ అనవసరంగా పిచ్చగుట్ట ధోరణిలో పార్లమెంట్ సభ్యులు అయిన గోరంట్ల మాధవ్ నీవు ఒక ఉన్నతమైన ఎంపి స్థానంలో ఉండి నీచమైన పని చేసి ఒక మహిళతో నీవు అసభ్యకరంగా, అసభ్య కరమైన రీతిలో వీడియో కాల్ మాట్లాడి, నీ వికృతి చేష్టలు ఈ గ్రామ ప్రజలే కాదు ప్రపంచ వ్యాప్తంగా నీవు చేసిన ఘనకార్యం ప్రతి ఒక్కరూ చూశారన్నారు. అడ్డంగా దొరికిపోయాక నీవు నోటికి వచ్చినట్లుమాట్లాడుతూ.. దాన్ని ఎడిట్ చేశారు.. మార్ఫింగ్ చేశారు.. అంటున్నావ్ అన్నారు. అధికార పార్టీ నీది నీకు దమ్ము ధైర్యం ఉంటే ఫోరెన్సిక్ ల్యాబ్ పంపిచి అక్కడ నేను కాదని నిరూపించుకో అంతేకానీ కమ్మ కులం కమ్మ కులస్తులే చేశారంటూ మీకు ఆరోపణలు సరికాదు. నీవు కమ్మకులస్తులకి క్షమాపణ చెప్పాలని సోదరుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సరిపూటి రమణ, గోనుగుంట్ల భూషణ్, నటేష్‌చౌదరి, సరిపూటి ముకుందానాయుడు, గుత్తా ధనుంజయ్‌నాయుడు, గొళ్ల సుధాకర్‌నాయుడు, గుర్రంప్రతాప్, తమ్మినేని శ్రీరాములు, బండమీదపల్లి శ్రీనివాసులు, రాజారావు,కూచిరాము, నరసింహులు, దబ్బర లక్ష్మినరసింహా, బోధపాటి ఆది, నరసింహులు, గోనుగుంట్ల శ్రీనివాస్‌చౌదరి, బొమ్మినేని శివ, చీరాల నరేష్, సురేష్, గడుపుటి, వేలూరి రాము, గొల్ల మధు, సరిపూటి శ్రీకాంత్, గుత్తా సుఖేందర్, పతకమూరి రాంప్రసాద్, తదితర కమ్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కాలవ ఇంట్లో వివాహ వేడుకల సందడి



మొదటి పేజి తరువాయి... శనివారం రాత్రి జరిగిన ఈ వేడుకలకు టీడీపీ మాజీ అధ్యక్షులు కళావెంకటరావు, మాజీ మంత్రులు గంటాశ్రీనివాసరావు, పల్లె రఘునాథరెడ్డి, దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, టీడీపీ నేత కోన రవికుమార్, తదితర ముఖ్యులు హాజరై నూతన జంటలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరాయ చౌదరి, జితేంద్రగౌడు ప్రభాకర్‌చౌదరి, అత్తార్ చాంద్‌బాషా, ఎటీడీపీ నేతలు పరిటాల శ్రీరామ్, ఉమామహేశ్వర్‌నాయుడు,అమిలినేని సురేంద్రబాబు, మారుతీచౌదరి,మాజీ జెడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు,ఎల్ నారాయణచౌదరి, సవిత, బండారు శ్రావణిశ్రీ, రామ్మూర్తినాయుడు, వెంకటరాముడు, వెంకటేశ్వర్లు, నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, రామలింగారెడ్డి, ఆదినారాయణ, సరిపూటి రమణ తదితరులు పాల్గొన్నారు.